ఉలిక్కిపడి లేచేడు ఆనందరావు.

"అబ్బ! ఎంత భయంకరమైన కల? ... ఏమిటా కల?... కల గుర్తు లేదు

భరించిన బాధల్ని మర్చిపోయినా, వాటి భీకరత్వం మర్చిపోనట్టు, ఆ కల గుర్తు లేకపోయినా, దాని బీభత్సం మాత్రం గుర్తుంది.

ఎంత ఘోరమైన కల

నిద్ర సుఖాన్నెరగదుట.

నేను ఆఖరికి నిద్రలో కూడా సుఖాన్నెరగను,

ఓసారి లెత్తా?... లేచి. కాసిని మంచినీళ్ళు తాగితే? .. కళ్ళజోడు ఎక్కడ పెట్టేనో?... లైటు, లైటు వేస్తే?... అన్నట్టు ఇంకెక్కడి లైటు? తీసేశాడుగా ఇంటాయన కనెక్షను.

నువ్వూ మనిషివే, నేనూ మనిషినే. కాని, నువ్వు నాకు ఒక్క పైసా బాకీ వున్నావా? అంతే, అది చాలు! నే నన్నే మాటలన్నీ నువ్వు నోరెత్తకుండా పడు ..

అద్దె ఇచ్చుకోలేని వాడివి ఇల్లెందుకు తీసుకున్నావ్.

పెళ్ళాం బిడ్డల్ని పోషించలేనివాడివి, నువ్వు పెళ్ళెందుకు చేసుకున్నావ్?

బతకలేక ఛస్తున్నవాడివి నువ్వు ఇంకా ఎందుకు బతికే వున్నావ్?

ఎన్ని మాటలన్నాడు నిజమే! రెణ్ణెల్ల అద్దె ఇవ్వలేదు తింటున్న ఆ గడ్డికూడా తినడం మానుకుని వస్తువులు పడుకోలేక అద్దె ఇవ్వలేదు. నా బతుక్కి పెంకుటిల్లు కూడానా?... పోనీ, ఏదయినా పాకలోకి మారిపోతే?

మొన్నగాక మొన్న దిగేరు బ్రహ్మాజీరావు మేషారు ఓ పాకలో, విన్నంతె విన్నవె. దిక్కుమాలిపోయి. దీనంగా నిలబడి పోయేరు నడివీధిన మేషారు. వాడవాడంతా మండి, మసి బొగ్గులయిపోయింది .. లేదు బాబూ లేదు! మా బతుకులికి రక్షణలేదు!... ఈ బాధలేనాలు. ఇంక వీటికితోడు ఇంట్లో బుగ్గి ఎత్తిపోసుకోవలసొస్తే... వద్దు నాయనా వద్దు.

కిర్రుమని చప్పుడవుతోంది మంచం, ఎవరో అటూ ఇటూ దొర్లుతున్నారు. ఎవరికో నిద్ర పట్టడంలేదు.

తమ్ముడేనేమో! వాడికి నిద్రపట్టడం లేదు కాబోలు! అవును ఎలా పడుంది? "నాకేంలే!" అని గుండెలమీద చెయ్యేసుకుని నిద్రపోవలసిన వయస్సే. కాని, అదొక్కటే దానికి వాడి అర్హత... నా చిన్నతనంలో. పూర్వం. చదువు కొకపోతే. ఒరే. వెధవా! గొడ్డు కాసుకుంటావు టా!. అనేవారు .. ఇప్పుడూ. ... ఇప్పుడు చదువుకున్న వాళ్ళు. వాళ్ళకి అపని ఇస్తే, చంక లెగరేసుకుని తీసుకుంటారేమో,

ఇప్పటి కప్పుడే ఏడాదవుతోంది వాడు లైమ్సు వేసయి... లేదు వుద్యోగంలేదు...

మనజాతి వెన్నెముకలకి వుద్యోగాల్లేవు...ఎక్కే గుమ్మం దిగే గుమ్మం...

ఎందుకు బాబులారా, లేని వుద్యోగాలకి ప్రకటనలు వేస్తారు? మీ వాళ్ళని ఎలాగా వేసుకుందా మనుకుంటున్నప్పుడు మమ్మల్నెందుకు బాబూ, అక్కడిదాకా రమ్మనడం: ఎందుకు తండ్రీ, మా బతుకుల్లో ఇంతలో ఆశలు రగిల్చి అంతలో మా గుండెలు పగులుస్తారు?... చెప్పెయ్యండి. ఈ దేశం మాది, ఈ వుద్యోగాలుమావి ఈ సంపదంతా మాది మావి అని చెప్పెయ్యకూడదా? ఎందుకిలా మమ్మల్ని పావుల్ని చేసి ఆడుకుంటారు? ఎందుకీ ముసుగులో గుద్దులాటలు?

ఎప్పుడో రుణపడి వున్నాడు, ఆ వర్క్‌షాపు వాడికి ఆరు నెల్లయి దాకిరీ చేస్తున్నాడు.

"వుద్యోగం మట్టుకు నే నివ్వలేను, అయినా మీ డిగ్రీలున్న వాళ్ళకి పనీ పరింగ చేతకాదు. పరుకు తక్కువా సోకెక్కువాను. అంతగా అడుగుతున్నావు కాబట్టి, నీకిష్టమైతే రోజూవచ్చి పని నేర్చుకో... జీతం ఏం ఇవ్వను సుమా! ముందే చెపుతున్నాను, నువ్వు వెళ్ళిపోయేటప్పుడు ఇదుగో ఇన్నాళ్ళు పనినేర్చుకున్నాడు. అని ఓ సర్టిఫికేటు మాత్రం ఇస్తాను. అది చూపిస్తే, నిన్ను కళ్ళకద్దుకుని ఎవడయినా తీసుకుంటాడు" అన్నాడు ఆ వర్క్‌షాపు ప్రొప్రయిటరు.

ఉద్యోగం దొరుకుతుందన్న ఆశ నా మట్టుకు నాకు లేదు, మరి వాడి కేమన్నా వుందేమో! వుంటుంది, వాడికా ఆశ వుంటుంది— ఈ



# నగలు కొనే రాక్షసి బొగ్గ

యన్. యస్. ప్రకాశరావు

మొగ్గల్ని విడకుండానే తెంపేస్తారని. ఈ పువ్వుల వందిరిమీద విష్వుల చేజతో చెరుగు తారని— వాడికింకా తెలీదు. అందుకే ఆశ వుంటుంది.

"ఇంటి దగ్గిర వుత్తినే కూర్చుంటే. నిజంగా వుద్యోగం వచ్చేదాటికి నేను అన్నీ మర్చిపోతా నన్నయ్యా! అందుచేత వాడి దగ్గర పనిచేస్తాను. సర్టిఫికేటు ఒకటి ఇస్తానన్నాడు కదా!" అన్నాడు తమ్ముడు.

పొద్దున్నవగా పోయి. సాయంత్రం వస్తున్నాడు... తోటకూర కాడలా వాడి పోతున్నాడు కానీ జీతం లేదు...కష్టాన్ని దోచుకోడం అంటే ఇదేనా!...పోని మానెయ్యి కూడదురా వెధవ గొడుపు— అంటే

"నేనేం అల్లానిడ నవల్లోని హీరోనా అన్నయ్యా! తప్పులు కడుగుతూ, కాలేజీకి వెళ్ళి యూనివర్శిటీ ఫస్టునై. మర్నాడు పోలీసు కమిషనరునో. పదిక్ ప్రాసిక్యూటర్నో అయి కూర్చోడానికి!" అన్నాడు వాడు.

నిజమే! మన బతుకులు అంత సమర్థులైన రచయితలు రాసిన నవలలు కావు. ఎవడో బుర్రా బుద్ధీ లేనివాడు. న్యాయం ధర్మం తెలీని వాడు. దయాదాక్షిణ్యం లేనివాడు రాసినవి మన బ్రతుకులు!

తమ్ముడికి నిద్రపట్టడం లేదు... నిదుర పోరా తమ్ముడా!... ఎంత బావుంటుందా పాట. ఎవరు పాడారు!... చిన్నప్పుడు ఏ పాట ఎవరు పాడారో, దాన్ని రాసిందెవరో, సంగీతం ఎవరిదో అన్నీ కంఠతా వుండేవి... ఇప్పుడు నా బ్రతుకే ఒక చేదుపాట అయిపోయింది... నిదుర పోరా తమ్ముడూ ని దపో. తెల్లవారితే. మళ్ళీ— సైరనూ, సువ్వూ— అంతా మామూలే పడుకో—

మంచం మళ్ళీ చప్పుడవుతోంది ... ఎవరో ముక్కు ఎగబీలుస్తున్నారు ... ఏడుస్తున్నారెవరో... చెల్లెమ్మా! రమా...ఆడది . ఎవరో ఏడుస్తున్నారు ... ఏడవడం ఆడదాని జన్మ హక్కు కాదుకాదు ఏడవడం ఆడదాని విధి!... హక్కులూ! విధులూ... సోషలు మేష్టారు చెపూవుంటారు ఓటు వెయ్యడం నీ హక్కు... తర్వాత నోరుమూసుకుని అనుభవించడం నీవిధి! ఎవరో ఒకర్ని కట్టుకోడం నీహక్కు. నన్ను కట్టుకుని ఏడవడం నీవిధి బాగుంది, బావున్నాయి. హక్కులూ! విధులూ! పెళ్ళిచేసుకుని ఏడుస్తోంది రమ! పెళ్ళికాక ఏడుస్తోంది చెల్లెమ్మ ఎప్పుడూ ఏడుపే... ఈ బతుకుల్లో నవ్వులేదు. ఆనందం లేదు.

నా పేరు ఆనందరావు. మన దేశంలో సోషలిజం ఎంత వుందో, నా బతుకులో ఆనందం అంతవుంది.

చెల్లే ఏడుస్తూ వుంటుంది. ఇంకదానికి ఏడుపే మిగిలింది! లేదు రక్షణ లేదు... మా కొంపలకి రక్షణ లేదు! మా ఆడపిల్లల మానాలకి రక్షణ లేదు. మా బతుకులకే రక్షణ లేదు...

రోడ్డుమీద ఆడది వొంటరిగా, ధైర్యంగా వెళ్ళడానికి అవకాశంలేని నాగరికత!

సినిమాహాల్లో, పరాయిపిల్ల పక్కన చోరవగా కూర్చుని భుజంమీద చెయ్యివేసే సంస్కారం!

పైసాకి చెల్లని అష్టావక్రుడికి సినిమా స్టారు కావాలి.


కట్నాలు, కట్నాలు. కట్నాలు కావాలి!

నన్ను నిలువునా దోచేసినా, మువ్వు అడిగిన కట్నంలో సగంకూడా ఇవ్వలేను.

హరిశ్చంద్రుడు అమ్ముడు పోయేట. నన్ను కొనుక్కో సాబూ.... నా చెల్లెల్ని పెళ్ళిచేసుకున్న సహోదరునికి నేను నీ బానిసనై పడుంటాను... నా తమ్ముడు ఆ వర్కుషాపులో బానిస, నేను ఏకు బానిసని, నా భార్య నాకు బానిస, మేమంతా బానిసలం ... బానిస వెధవలం!!

నేను హైస్కూల్లో హిందీ మేష్టర్ని. నా హిందీ ఎవరికి అక్కర్లేకపోయినా, నా చెల్లెలికి కావాలి... నా చెల్లి హిందీ పరీక్షలు పేసయింది టైపు నేర్చుకుంటోంది, అందంగానే వుంటుంది! పని పాట్లన్నీ చేస్తుంది... ఏకు బానిసగా వుంటుంది...

ఇంకేం కావాలి తండ్రీ!... డబ్బు..., డబ్బేనా!




అందం అక్కర్లేదు నీక్కావల్సింది. డబ్బేనా!

గుణం అక్కర్లేదు నీకు కావల్సిందేమిటి. డబ్బేనా!

చదువు అక్కర్లేదు నీకేం కావాలి. డబ్బే కదూ!

—ఎవరా వెక్కుతున్నది?... చెల్లేనా?... దానికి బాధల బరువులు ఎక్కువయి పోతున్నాయి... రమ వట్టి మనిషి కాదు... అమ్మ వెళ్ళిపోయింది. ఇంటి భారం అంతా చెల్లిదే.

అమ్మ వెళ్ళిపోయింది. పోరాడి, సాధించి మరీ వెళ్ళిపోయింది.

నాకు నవ్వు వొస్తోంది.

నాకు ఏడుపు వొస్తోంది.

నాకు నవ్వూ, ఏడుపూ వొస్తున్నాయి!

పేదవాళ్ళని, పెద్దవాళ్ళు హింసిస్తారు. అది నిజం. అది చరిత్ర... కాని, పేదవాళ్ళని, పాటి పేదవాళ్ళు కూడా హింసిస్తారనుకోలేదు నేను. "వున్నారు సుమా! అలాంటి వాళ్ళూను" అని చూపించింది అమ్మ!

అమ్మ! నన్ను కన్నతల్లి!... నాన్న బ్రతుకున్నన్నాళ్ళూ అమ్మ బతికింది—భయంభయంగా వొదిగొదిగి చావు దెబ్బలు తింటూ బానిసలాగ. పిల్లలం మేమూ బతికేం— బానిస పిల్లల్లాగ గడగడ వణుకుతూ.

"కట్టుకున్న మొగుడ్డాడు లేనేలేదు. కనీసం పిల్లల్నైనా సుఖపడతాననుకున్నారా అనందం! ఈ కోరిక కాదనకు. మరి బతికినన్నాళ్ళూ నువ్వు బతకమన్నా బతకన్నా నాయనా! ఆ కాశీ విశ్వేశ్వరుణ్ణి కళ్ళారా చూసేసి "హరీ" మంటాను. మరి నువ్వు అప్పే చేస్తావో తప్పే చేస్తావో నన్ను మాత్రం పంపించు నా తండ్రీ! చికాకులు వున్నాయంటున్నావు. ఒరే, బాబూ! చికాకులు లేనిదెప్పుడు! చచ్చి స్వర్గాన వున్న నా తండ్రి చికాకుల్లోనే బతికేడు. నా బతుకు బతుకంతా చికాకుల్లోనే గడిచింది. ఇప్పుడు చూస్తున్నాను. నువ్వూ చికాకుల్లోనే రోజులు గడుపుతున్నావు.— వీటికి అంతా, దరా నాయినా ముష్టి వెధవలమై పుట్టేం. మహారాజ భోగాలు రమ్మంటే మాత్రం వొస్తాయిటా వెర్రినాగన్నా! మీదెక్కి కూర్చున్న రాతని వెధవలు ఇంకా అలాగే కూర్చుంటే, నీ పిల్లల్నాడుకూడా మనం ఇలాగే ముష్టివెధవల్లాగే వుంటాం... అంచేత నువ్వు మాత్రం నన్ను కాదనకు. ఎలాగోలాగ చూసి నన్ను పంపించు" అంది అమ్మ.

నేను పంపించలేనమ్మా! డబ్బిచ్చి నిన్ను కాశీ పంపించలేను. డబ్బిచ్చి నిన్ను కాశీ పంపించలేను. లంచం ఇచ్చి తమ్ముణ్ణి వుద్యోగానికి పంపించలేను. కట్నం ఇచ్చి చెల్లిని అత్తవారింటికి పంపించలేను. ఫీజులిచ్చి రమ్మని ఆస్పత్రికి పంపించలేను. మీ అందరికీ చిప్ప చేతికిచ్చి, ధైర్యంగా నా బతుకుని కాటికి పంపించలేను... పంపించలేనమ్మా పంపించలేను!

ఎన్ని మాటలంది! అమ్మ నన్ను కని, ప్రేమతో పెంచిన అమ్మ! ఎందుకంత కఠినంగా మారిపోయింది! చావు దెబ్బలు, బండబూతులు తిట్లూ తిని... సెన్సిటివ్‌నెస్ పోగొట్టుకుంది. అనుకున్నపని సాధించాలనే మొండి పట్టుదల సంపాయించింది. అందరిమీదా కసి పెంచుకుంటోంది... ఎన్ని మాటలంది! నా బుర్ర వాచిపోయింది... అప్పుతెచ్చి పంపించేను. అప్పిచ్చిన వాడి మాటలకి నా బుర్ర వాచిపోతోంది.

అన్నట్టు నా బుర్ర ఇంతకుముందే వాచిపోయింది. అవ్వ! గుండ్రాయంత బొడిపె ఇంకా అలాగే వుంది!... నేను చచ్చేదాకా అది అలాగే వుంటుంది కాబోలు!

"మాకు హిందీ వద్దు!
హిందీ మా మీద రుద్దొద్దు!"

హిందీ మేష్టర్ని కొడితే, హిందీ పోతుందా, ఓ భావి భారత పౌరులారా!

రోడ్డుమీద నేను వంటరిగా పోతూవుంటే, నా మీద రాళ్ళు విసిరితే మీ మీద హిందీ రుద్దడం మానేస్తారా చెప్పండి— ఓ నవభారత నిర్మాతలారా, చెప్పండి.

అదే నిజమైతే నన్ను చంపెయ్యండి. మీకు హిందీ పీడ వదుల్తుంది; నాకు నా పీడ వదుల్తుంది.

స్కూళ్ళ తనిఖీకి ఇన్‌స్పెక్టర్ వస్తే, హిందీ పాఠంలో అడిగిన ప్రశ్నలకి మీరు జవాబులు చెప్పడం మానేసే, హిందీ భాష ఏడ్చుకుంటుందనుకున్నారా బాబూ! కాదు. ఏడ్చుకునేది నేను! ఆ ఇన్‌స్పెక్టర్ చెడ్డగా రాసుకునేది నా మీద! వంజాయిషీ చెప్పమనేది నన్ను!

ఎందుకు, ఎందుకిలా నన్ను బతికివుండనిచ్చి చిత్రహింసలు పెడతారు!

—ఎవరో మళ్ళీ ముక్కు ఎగబీలుస్తున్నారు. నిద్ర పట్టడం లేదెవరికో... ఎవరో లేవ


## పొడుగు పెరగండి!

"WHEN NATURE FAILS"

ప్రపంచ ప్రఖ్యాతి పొందిన మా "హైటెక్స్" "Hytex" ఔషధం ఉపయోగిస్తే మీరు గ్యారంటీగా 2 నుంచి 6 అంగుళముల వరకు పొడుగు పెరగగలరు. ఏ వయస్సులోవున్నా పరవాలేదు. స్త్రీ,పురుషులు పుచ్చుకోవచ్చు. ఒక సీయల్ వెల (20 Tabs) రూ. 3-75. పోస్టేజి అదనం.

నెరసిన శిరోజాలను పోగొట్టుకోండి

మా నిరపాయకరమైన, మహాపనగల "బాల్ కాలా తేల్" "BAL KALA TEL" తెల్లవెంట్రుకలు శాశ్వతంగా ప్రేళ్లలోపహా నల్లబడేలా చేస్తుంది. ఒక సీయల్ వెల రూ. 3.75. పోస్టేజి అదనం. 3 సీయల్స్ వెల రూ. 7-50.

ఉత్తరములు అంగ్లంలో వ్రాయండి.

N. B: Correspond in English
M/S. VICTORIA COMMERCIAL Co.
Beat No. 29 (A. W. V./19)
Flat Door No. 3883
AMBALA CANTT. (N. India)

# రగులుకొనే రాక్షసిబొగ్గు

వల కుమిలి కుమిలి ఏడుస్తున్నారు-రమే నేమో!

ఎందుకు రమా, ఏడుస్తావు! ఏడవ కేడవకు. నీ బాధ నాకు తెలుసును రమా! ఆస్పత్రులు న్నాయి; డాక్టర్లు నేవలున్నాయి; మంచి మందు లున్నాయి-కాని. అవి మనకి మాత్రం లేవు రమా! అవి మనకోసం కాదు.

ఈసారి నేను ఆపరేషన్ చేయించుకుంటాను నన్ను మరి కాదనకు రమా! కానుపు కానుపుకీ నువ్వు ఎంత బలహీనంగా అయిపోతున్నావో తెలుసా! నిన్ను నువ్వు అద్దంలో ఒక్కసారి చూసుకున్నావా రమా!... పాతికేళ్ళకే నీకీ ప్రేతకళ ఏమిటి రమా!

కిలకిల నవ్వుతున్న బాణ్ణి, పూర్తిగా రెండే ళ్ళన్నా నవ్వనీయకుండానే కాల్లోకి తీసుకుపో యింది కలరా....

రమా! ఇవ్వాళ్ళూ నీకు తెలియకుండా వుంచేను. ...ఓరోజు- బాబుని పాతి పెట్టిన తరవాత నాలుగు రోజులకి – ఆరోజు – మునిసి పాల్టీ వాళ్ళొచ్చి నన్ను అక్కడికి తీసుకెళ్ళేరు. "ఎక్కడ పాతేవో చూపించు" అన్నారు. చూపించేను రమా! ఈ చేతుల్తోనే చూపించేను.

బతికున్నవాళ్ళు ఎలా రోజుకో చావు ఛస్తు న్నారో ఎవరికీ అక్కర్లేదు. చచ్చిపోయిన వాడు నిజంగా ఫలానా జబ్బుతో చచ్చిపోయేడో లేదో కావాలి!... మనం ఎవరికీ అక్కర్లేదు రమా!

రమా! నేనీసారి తప్పకుండా ఆపరేషన్ చేయించు కుంటాను. ఈ కానుపూ ముందు దానాగే నిలవక పోతుందా! పోనీ ... మనం మన పిల్లలకి ఏం ఇవ్వగలవం! పిల్లల్ని కనాలి! నిప్పంతు అయిపోతాం!... ఈ నరకంలోంచి మనల్నే దేవుడూ రక్షించడం లేదు. పున్నామ నరకం అదుందో లేదో. దాని గురించి ఎందుకు రమా. మనకి బెంగ?

ఏడవకు రమా, ఏడవకు.

అంతా నిశ్శబ్దంగా వుంది.

ఎవరూ ముక్కు ఎగబీల్చడం లేదు. అటూ ఇటు దొర్లడం లేదు... కాని, నాకు నమ్మకం లేదు. ఎవరో ఈ అర్ధరాత్రి. ఈ కటికచీకట్లో బాధపడుతున్నారు... ఎవరది?

ఒక్కసారి చిన్న కేకవేస్తే, తెలిసిపోతుంది ఎవరు మేలుకొని వున్నారో!

గట్టిగా పలవరించినట్టు మాట్లాడాడు ఆనందరావు.

"అన్నయ్యా!"

"ఏమండీ"

"పెద్దన్నయ్యా!"

ఒకే సారి నిని పించేయి!

అంతా మేలు కొనే వున్నారు! ఎవరికీ నిద్ర పట్టడం లేదు! ఎవరిని ఓదార్చేది! ఏడవకండేడవ కండని ఎవరితో అనేది! ... అసలలా అనడానికి నాకున్న అర్హత ఏమిటి!

"ఏమ యిందండీ!"

"ఎందు కన్నయ్యా, అలా అరిచేవు!"

"ఏం లేదు, ఏం లేదు. ఏదో పీడ కల! ... పడుకోండి, మరేం లేదు పడుకోండి "అన్నాడు ఆనందరావు.

* * *

"మేష్టారూ! ఈ కథ సుఖాంతామా, దుఃఖాంతమా సార్!"

"ఏమోనండీ, తెలియదు. కాని, ఒకటి మాత్రం తెలుసును, ఆనందరావూ, అతని భార్యా, చెల్లి, తమ్ముడూ—పీడ కలలు ఏమీ రాకపోతే —తెల వారే దాకా నిద్ర పోతారు. కాని,... కాని ఆతరవాత మేలుకుంటారు, లేస్తారు." ★


## వేంకటరమణ సాహిత్య పదావళి - 6.

(శాశ్వత సుప్రీం కోర్టు తీర్పు ననుసరించి నిర్వహించబడుతున్న సాహిత్య పోటీ)

## రూ. 1500 గెలుపొందండి

ఆల్ కరెక్టుకు రూ. 800. ఒక తప్పుకు రూ. 400 రెండు తప్పులకు రూ. 300

సూచన : ఆధారముల సహాయంతో మీరు కావలసిన పదమును కొట్టివేయండి.

| | ① | రూ1 | ② | రూ1 | ③ | రూ1 | ఉచిత కూపను | |
|---|---|---|---|---|---|---|---|---|
| 1 | యౌవనం | మానవత | యౌవనం | మానవత | యౌవనం | మానవత | యౌవనం | మానవత |
| 2 | అమానుషత్వం | మూర్ఖత్వం | అమానుషత్వం | మూర్ఖత్వం | అమానుషత్వం | మూర్ఖత్వం | అమానుషత్వం | మూర్ఖత్వం |
| 3 | నిరీక్షణ | విరహం | నిరీక్షణ | విరహం | నిరీక్షణ | విరహం | నిరీక్షణ | విరహం |
| 4 | అధిక | తేజోవంత | అధిక | తేజోవంత | అధిక | తేజోవంత | అధిక | తేజోవంత |
| 5 | మరికొన్ని | అనేక | మరికొన్ని | అనేక | మరికొన్ని | అనేక | మరికొన్ని | అనేక |
| 6 | నాగరికత | సంస్కారం | నాగరికత | సంస్కారం | నాగరికత | సంస్కారం | నాగరికత | సంస్కారం |
| 7 | చావడం | బలికావడం | చావడం | బలికావడం | చావడం | బలికావడం | చావడం | బలికావడం |
| 8 | దౌర్భాగ్యం | బలహీనత | దౌర్భాగ్యం | బలహీనత | దౌర్భాగ్యం | బలహీనత | దౌర్భాగ్యం | బలహీనత |
| 9 | జీవితము | దాంపత్యం | జీవితము | దాంపత్యం | జీవితము | దాంపత్యం | జీవితము | దాంపత్యం |
| 10 | విచిత్రతత్వ | క్రొత్తదన | విచిత్రతత్వ | క్రొత్తదన | విచిత్రతత్వ | క్రొత్తదన | విచిత్రతత్వ | క్రొత్తదన |

* ప్రతి మూడు కూపనులు పాల్గొనిన వారికి నాల్గవ కూపను ఉచితము. VRSP-6 *

మీ నిబంధనలకు బద్ధుడనై పోటీలో పాల్గొనుచున్నాను.

పేరు.................................................అడ్రసు..................................................

ముఖ్య నిబంధనలు : (1) ఆధారములు భారతీయ రచయితల పుస్తకములనుండి తీసి కొనబడినవి. రచయిత తన పుస్తకములో వాడినపదమే సరియైనది. (2) కూపను ఒక్కింటికి ఒక రూపాయి ప్రవేశరుసుము M.O ద్వారాగాని, క్రాస్ చేయని I.P.O ద్వారాగాని నగదురూపముగా గాని పంపించవలెను. కూపనుతో M. O. రశీదు జతపర్చవలెను. (3) విజేతల పట్టికకు 15 పై. ల పోస్టేజి పంపించవలెను. (4) ఒకరు ఎన్ని కూపనులైనను పంపించవచ్చును. మీ కూప నులు ముగింపు తేదీనాడుకూడా ఎక్స్‌ప్రెస్ పోస్టుద్వారా పంపవచ్చును.

మార్చబడిన ముగింపు తేదీ :

## 8-11-69

ఆధారములు : (1) జీవితం అనే వ్యాయ స్థానంలో త్యాగనిరతియౌవనం/మానవత జవాబు చెప్తోంది. (2) పువ్వువంటి మనిషిలోనే ముల్లు లాంటి అమానుషత్వం/మూర్ఖత్వం దాగి వుండ వచ్చును. (3) ప్రేమించేవాణ్ణి నిరీక్షణ/విరహం అగ్నిపరీక్ష చేస్తూవుంటుంది. (4) అల్పుని విశ్వా సం అల్పమైంది, అధికుని విశ్వాసం అధిక/తేజో వంతమైంది. (5) మనం ఒక విషయం చూసి తెలుసుకొంటే దానిబట్టి మరికొన్ని/అనేక విష యాలు వూహించవచ్చు. (6) మాట్లాడే భాషని బట్టి మాట్లాడే వాళ్ళ నాగరికత/సంస్కారం నిర్ణ యమెట్లా అవుతుంది? (7) ఇంకొకరికి సహాయ పడడమంటే మనం చావడం/బలికావడం కాదు. (8) మగాడికి పనిలేకపోవడమంత దౌర్భాగ్యం/ బలహీనత మరొకటిలేదు. (9) యదార్థముగా జీవితము/దాంపత్యంలో నైక్రొత్తయనుభవమయి నను నొక్కసారియే జరుగును. (10) ఈ శరీ రము పంచభూత సమ్మేళనము. ఈ సమ్మేళన ములో నొక విచిత్రతత్వ/క్రొత్తదనమున్నది.

అడ్రసు : మేనేజరు,

వేంకటరమణ సాహిత్య పదావళి,

వరంగల్-2 (A. P)